


సోమవారం 13 అక్టోబర్ 2025

పేజీలు : 10

# బీ సి రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



బి సి రిజర్వేషన్లకు ప్రభత్వం కట్టుబడి ఉందని, డిసిసిబి ఎన్నికల అబ్జర్వర్ వేలు వేణుస్వామి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నివాసంలో డిసిసి అధ్యక్షుడు చిక్కుడు వంశీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా లోని నాగర్ కర్నూల్,వనపర్తి, గద్వాల్ జిల్లాల డిసిసి అధ్యక్షుల ఎన్నిక కోసం తనను అబ్జర్వర్ గా నియమించడం జరిగిందన్నారు.ఈ మూడు జిల్లాలకు సంబదించి ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా నాయకులు,ప్రజా ప్రతినిధులు,

# కాంగ్రెస్ నాయకులపై అవినీతి ఆరోపణ చేస్తే ఊరుకోం

కాంగ్రెస్ నాయకులపై అవినీతి ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని కల్వకుర్తి మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిలు హెచ్చరించారు. ఇటీవల సర్వేనెంబర్ 57/ఎ/2 లో 722 గజాలు ప్లాటు విషయంలో కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారని టిఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొనడం పట్ల ఆనంద్ కుమార్ తీవ్రంగా స్పందించారు.



# దళితుల ఆత్మహత్యలు పరిష్కారం కాదు

# ఆత్మగౌరవం కోసం తిరగబడండి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి అనుసరిస్తున్న విధానాలతో దేశంలో కుల వివక్ష పెరిగిపోతోందని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆందోళన వ్యక్తం చేశారు.నోటితో ఆదర్శాలు వల్లించే బీజేపి నాయకుల చేతల్లో దళితులు,నిమ్న వర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని బలవంతపు చావులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు.దళితుల జీవించే హక్కు కాలరాస్తున్న బీజేపికి కేంద్రంలో అధికారంలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయారన్న ఆయన హిందువులందరు ఒక్కటే అని చెప్పే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ బాగవత్ దేశంలో జరుగుతున్న సంఘటనలపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్పై ఓపెన్ కోర్టులో బూటు విసిరిన ఘటనపై ప్రధాని మోదీ స్పందించిన తీరు దేశంలోని దళితులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్న ఎంపీ డాక్టర్ మల్లురవి పార్లమెంట్లో తాము దిష్టిబొమ్మల్లా చేతులకు కట్టుకుని కూర్చోలేమని స్పష్టం చేశారు.రాజ్యాంగ వేదికలపై దళితులపై జరుగుతున్న దాడులను నిలదీస్తునే ఉంటామన్నారు.



# దళితుల ఆత్మహత్యలు పరిష్కారం కాదు ఆత్మగౌరవం కోసం తిరగబడండి





బీజేపికి కేంద్రంలో అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదు

నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

**కల్వకుర్తి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి అనుసరిస్తున్న విధానాలతో దేశంలో కుల వివక్ష పెరిగిపోతోందని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆందోళన వ్యక్తం చేశారు.నోటితో ఆదర్శాలు వల్లించే బీజేపి నాయకులు చేతల్లో దళితులు,నిమ్న వర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని బలవంతపు చావులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు.దళితుల జీవించే హక్కు కాలరాస్తున్న బీజేపికి కేంద్రంలో అధికారంలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయారన్న ఆయన హిందువులందరు ఒక్కటే అని చెప్పే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ బాగవత్ దేశంలో జరుగుతున్న సంఘటనలపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్పై ఓపెన్ కోర్టులో బూటు విసిరిన ఘటనపై ప్రధాని మోదీ స్పందించిన తీరు దేశంలోని దళితులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్న ఎంపీ డాక్టర్ మల్లురవి పార్లమెంట్లో తాము దిష్టిబొమ్మల్లా చేతులకు కట్టుకుని కూర్చోలేమని స్పష్టం చేశారు.రాజ్యాంగ వేదికలపై దళితులపై జరుగుతున్న దాడులను నిలదీస్తునే ఉంటామన్నారు. ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, డా.వంశీకృష్ణ, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ కలిసి పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కుల వివక్షను పెంచి పోషిస్తున్న బీజేపి విధానాల కారణంగా హర్యానాలో దళిత ఐపిఎస్ సూసైడ్ చేసుకున్నారని ఆరోపించారు.తనపై అధికారుల వేధింపులను మూడు పేజీల మరణ వాంగ్మూలంలో ప్రస్తావించిన హర్యానాలోని బీజేపి ప్రభుత్వం,ఐపిఎస్ల వ్యవహారాలను పర్యవేక్షించే కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఆత్మహత్యకు పాల్పడిన ఐపిఎస్ అధికారి భార్య ఐఏఎస్ అధికారిణి అయినప్పటికి తన భర్త చావుకు కారణమైన దోషులకు శిక్షలు పడేలాచూడాలని అర్థించే దుస్థితి నెలకొందన్నారు. తన ప్రతిభతో సుప్రీం చీఫ్ జస్టిస్ వరకు ఎదిగిన జస్టిస్ గవాయ్పై కోర్టులో బూటు విసిరిన ఘటనతో ప్రపంచ దేశాల ముందు భారత్ తలదించుకోవాల్సిన దుస్థితి కల్పించారని అన్నారు.ఈ ఘటనలపై ప్రధాని మోదీ ఎందుకు స్పందించలేదని నిలదీశారు.తనను తాను చాయ్వాలాగా,బీసీల బిడ్డగా చెప్పుకునే ప్రధాని మోదీ ఈ ఘటనలను బహిరంగంగా ఖండించి ఎందుకు మద్దతుగా నిలవలేదని ప్రశ్నించారు.దళితులు ఐఏఎస్లు,ఐపిఎస్లు,జడ్జీలుగా ఎదిగితే బీజేపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు.ప్రజాస్వామ్య దేశంలో దళిత ఐఏఎస్,ఐపిఎస్,జడ్జీలకే రక్షణ లేకపోతే సామాన్య దళితుల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు.జస్టిస్ గవాయ్పై జరిగిన దాడిపై కె.ఎ. పాల్ కేసు వేసే వరకు కేంద్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదని విమర్శించారు.దళితులు జీవించే హక్కును కాలరాస్తున్న బీజేపి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించుతారని హెచ్చరించారు. ఆత్మహత్యలు కాదు తిరగబడండి... ఉన్నత చదువులతో ఎదుగుతున్న దళితులు అవమానాలు,వివక్షకు గురై ఆత్మనూన్యతతో ఆత్మహత్యలకు పాల్పడటం పరిష్కారం కాదన్న మల్లు రవి తిరగబడాలని పిలుపునిచ్చారు.దళితులకు చావాల్సిన పరిస్థితులే ఎదురైతే దీనికి కారణమైన వారిని చంపిన తర్వాతే తమ చావు గురించి ఆలోచించాలన్నారు. రాజ్యసభలో మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా పదే పదే అంబేద్కర్ పేరు తలిస్తే ఏమోస్తుందని వెటకారం చేస్తు దేవుడిని తలుచుకుంటే పుణ్యమొస్తుందని అనడం దుర్మార్గమన్నారు.అయోధ్యలో రాముడి గుడి కట్టించిన బీజేపి రాముడి ఆదర్శాలను భూస్థాపితం చేసిందన్నారు.దేశంలో దళితులు, నిమ్న వర్గాలను తుడిచేయడం రామ రాజ్యమా అని ప్రశ్నించారు. మర్యాద పురుషోత్తముడైన రాముడి పేరుతో రాజకీయాలు చేసే బీజేపికి ఆయన పేరు ఎత్తే యోగ్యత లేదన్నారు. దళితుల హక్కుల రక్షణకై సంస్థ ఏర్పాటు..., దళితుల హక్కులు, భవిష్యత్, రక్షణ తదితర అంశాలపై త్వరలో ఒక సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు మల్లు రవి ప్రకటించారు.జాతీయ ఎస్సీ కమీషన్లో దాఖలైన కేసుల సంఖ్య పెరిగిందని వాటిని మూసేయాలని కేంద్రం ఆదేశించడం దిగజారుడుతనానికి పరాకాష్టగా అభివర్ణించారు. సుప్రీం కోర్టు, హైకోర్టులలో కేసుల సంఖ్య పెరిగితే విచారణ లేకుండా వాటిని కూడా మూసేస్తారా అని ప్రశ్నించారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దళితులు,నిమ్నవర్గాల జాతుల సంరక్షణకు అభయమిస్తే బీజేపి ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారో దేశమంతా గమనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మహిళ నాయకురాలు రేష్మ, యువ నాయకులు మధుసూదన్ రెడ్డి, పాండురంగారెడ్డి, పడకంటి వెంకటేష్, ఆరిఫ్, తదితరులు ఉన్నారు.

# డీసీసీ అధ్యక్షులపై కసరత్తు

**మహబూబ్‌నగర్:** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రద్దుతో ఆశావహుల్లో నైరాశ్యం అలుముకుంది. ఇదే క్రమంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టడం.. ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్న డీసీసీ అధ్యక్ష పీఠాల భర్తీకి కసరత్తు ప్రారంభించడంతో పార్టీలో మళ్లీ సందడి మొదలైంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఖరారుకు సంబంధించి ఏఐసీసీ పరిశీలకులుగా నియమితులైన వారు జిల్లాల బాట పట్టారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల పరిశీలకుడు కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణస్వామి శనివారం పాలమూరుకు చేరుకున్నారు. ముందుగా నారాయణ పేటలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌కు చేరుకుని స్థానిక నేతలతో ముచ్చటించారు. ఆదివారం నుంచి ఈ రెండు జిల్లాల్లో అభిప్రాయాల సేకరణతో పాటు డీసీసీ అధ్యక్షుల ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. అదేవిధంగా మరో పరిశీలకుడు పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి ఆదివారం నాగర్‌కర్నూల్, 14న వనపర్తి, 16న జోగుళాంబ గద్వాలలో పర్యటించనున్నారు.

## నాణ్యత లేని మాంసాన్ని అంటకడుతున్న వ్యాపారులు



**జడ్చర్ల టౌన్, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి)** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ కేంద్ర ప్రాంతం కావేరమ్మపేట మటన్ మార్కెట్లో నాసిరకం, పురుగులు పట్టిన మాంసం విక్రయం జరుగుతుండడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ప్రజా ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కొంతమంది వ్యాపారులు లాభాల కోసం ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే శనివారం ఉదయం పట్టణ కేంద్రానికి చెందిన కొంతమంది యువకులు కావేరమ్మపేట మటన్ మార్కెట్లో మాంసం కొనుగోలు చేసేందుకు వెళ్లారు. ఆ సమయంలో ఒక దుకాణంలో పురుగులు పట్టిన బోటీని విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయంపై యువకులు వ్యాపారిని ప్రశ్నించగా, అతను దురుసుగా ప్రవర్తించి, వారిపట్ల అసభ్య పదజాలంతో మాట్లాడుతూ బెదిరించాడని స్థానికులు ఆరోపించారు. ఆ యువకులలో ఒకరు స్థానిక కౌన్సిలర్ కావడంతో విషయం వేగంగా బయటకు వచ్చింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందన్న భయంతో సదరు వ్యాపారి క్షమాపణలు చెప్పి, “ఇకపై ఇలాంటి మాంసాన్ని విక్రయించను” అంటూ అక్కడి నుంచి మెల్లగా తప్పించు కున్నాడు. స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ “ప్రజల ఆరోగ్యాన్ని హానికరించే రీతిలో మాంసం విక్రయించడం చాలా పెద్ద నేరం. మున్సిపల్ కమిషనర్ వెంటనే మార్కెట్లో తనిఖీలు జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ప్రతి వారంలో ఒకసారి మాంసపు దుకాణాలపై సక్రమ నిఘాలు జరిపి పరిశుభ్రతను నిర్ధారించాలని మున్సిపాలిటీ అధికారులను కోరుతున్నారు. అదేవిధంగా, మార్కెట్ పరిసరాల్లో వ్యర్థాల పారవేత, మలినజలాల వ్యవస్థలో నిర్లక్ష్యం కారణంగా దుర్వాసన వ్యాపిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## అయ్యప్ప దేవాలయానికి 5 లక్షల రూపాయలు విరాళం.



**కొల్లాపూర్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి.** ఆర్టీసీ బస్సు డిపో వెనకాల ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు, అయ్యప్ప స్వామి దేవాలయంలో మిగిలి ఉన్న పనులు పూర్తి చేయడానికి. తెలంగాణ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక పురావస్తు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 5 లక్షల రూపాయలును ఆలయ కమిటీ కి ఇచ్చారు. దేవాలయంలో ఉన్న పనులను ఎస్టిమేషన్ వేసి దేవాలయం కమిటీ మొదలుపెట్టారు,కార్యక్రమంలో. కమిటీ అధ్యక్షులు చింతల సాయిబాబా. ప్రధాన కార్యదర్శి తమటం రామన్ గౌడ్. సభ్యులు కొట్ల రాఘవేంద్ర. శ్రీరామ్. పాల్గొన్నారు.

# బీ సి రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉంది





**-అందరి ఆమోదంతో డిసిసిబి అధ్యక్షుడి ఎన్నిక**

**వేలు నారాయణ స్వామి**

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** బి సి రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, డిసిసిబి ఎన్నికల అబ్జర్వర్ వేలు వేణుస్వామి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నివాసంలో డిసిసి అధ్యక్షుడు చిక్కుడు వంశీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా లోని నాగర్ కర్నూల్,వనపర్తి, గద్వాల్ జిల్లాల డిసిసి అధ్యక్షుల ఎన్నిక కోసం తనను అబ్జర్వర్ గా నియమించడం జరిగిందన్నారు.ఈ మూడు జిల్లాలకు సంబదించి ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా నాయకులు,ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకుల అభిప్రాయం పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 22వ, తేది మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటలకు దరఖాస్తులు స్వీకరించి అభ్యర్థులతో సమావేషాన్ని ఏర్పాటు చేసి ఎంపిక నిర్వహిస్తామన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల కేటాయింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, తమిళనాడు, కర్ణాటక, తరహాలో తెలంగాణలోను రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. డిసిసి అధ్యక్షుల నియామకాన్ని ఖర్గే, రాహుల్, సోనియా గాంధీలు ప్రకటిస్తారని న్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, అబ్జర్వర్లు బొజ్జ సంధ్యా రెడ్డి, సాంబూల శ్రీకాంత్ గౌడ్,జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ చైర్మన్ రమణరావ్,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై అవినీతి ఆరోపణ చేస్తే ఊరుకోం

**మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ నాయకులపై అవినీతి ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని కల్వకుర్తి మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిలు హెచ్చరించారు. ఇటీవల సర్వేనెంబర్ 57/ఎ/2 లో 722 గజాలు ప్లాటు విషయంలో కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారని టిఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొనడం పట్ల ఆనంద్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఆ సర్వే నెంబర్లో 2017లో 51 ప్లాట్లకు లేఔట్ చేశారు. అప్పటి సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 47, 48, 49, 50, 51 ప్లాట్లలో మొత్తం 722 గజాలు గ్రామపంచాయతీకి ఇచ్చారు. 2020 కంటే ముందే మిగతా 46 ప్లాట్లు వెంచర్ నిర్వాహకులు అమ్మేశారు. గ్రామ పంచాయతీకి ఇచ్చిన ప్లాట్లకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తో కలిసి మాజీ చైర్మన్ సత్యం ఎల్ఆర్ఎస్ కట్టారని ఆనంద్ కుమార్ ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సబ్ రిజిస్టర్ అవినీతికి పాల్పడ్డారని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షాహిద్ చెందిన స్థలంలో ఇంత తతంగం జరుగుతుంటే ఆయనకు తెలియదా అని ఆనంద్ కుమార్ ప్రశ్నించారు. 2011లో 46 సర్వే నెంబర్లో గల 28 నెంబర్ ప్లాట్ 180 గజాలు అప్పటి సర్పంచ్ వికలాంగులకు కేటాయించారు. ఈ ప్లాటును 2023లో కోఆప్షన్ నెంబర్ ఖలీల్ రూ.9లక్షలకు గిరిధర్ అనే వ్యక్తికి అమ్మారు. ఆ ప్లాట్ వికలాంగులకు కేటాయించిన సంగతి తెలియక కొనుగోలు చేసిన గిరిధర్ తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నేటికీ ప్లాట్ అమ్మిన వ్యక్తి ఇంటి చుట్టూ తిరుగుతున్నాడని చెప్పారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ ప్లాట్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడైనా అవినీతికి పాల్పడ్డారని నిరూపిస్తే మేము రాజకీయ సన్యాసం తీసుకుంటామని. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయమని, ఒకవేళ మీరు నిరూపించకపోతే మీరు రాజకీయ సన్యాసం చేస్తారా అని ఆనంద్ కుమార్ టిఆర్ఎస్ నాయకులకు ప్రశ్నించారు. కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో గల వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ 2018లో పూర్తయింది.అట్టి కాంప్లెక్స్ లో వాణిజ్య కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయినా నేటికీ కాంప్లెక్స్ యజమాని ఒక్క రూపాయి టాక్స్ కూడా మున్సిపాలిటీకి కట్టలేదని ఆనంద్ కుమార్ తెలిపారు. బిల్డింగ్ కొలతలు తీసుకోవడానికి వెళ్లిన మున్సిపల్ సిబ్బందిని తిట్టి తరమేస్తున్నారని ఆరోపించారు. కాంప్లెక్స్ నిర్మాణం సమయంలో ఆర్ అండ్ బి రోడ్డును కబ్జా చేసి నిర్మించారని ఆనంద్ కుమార్ ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ సిబ్బందికి రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు వచ్చేవని వారికి వచ్చే జీతంలో సదరు ఏజెన్సీ వారు పిఎఫ్ డబ్బులు కట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఏజెన్సీ కాంట్రాక్టర్లు తొలగించి డైరెక్టుగా ఉద్యోగుల అకౌంట్లో ప్రతినెల జీతాలు జమ అయ్యేలా చేశారని కొనియాడారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తిలో 22 వార్డుల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఆనంద్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షాన్ వాజ్ ఖాన్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాల రాములు, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు గోరటి శీను, ఎజాజ్, బాలునాయక్, నాయకులు హనుమాన్ నాయక్, చిన్న రాంరెడ్డి, పాండురంగారెడ్డి, విశ్వవేగం భాస్కర్, వెంకటేష్, శ్రీనివాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్క నాయక్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.



**కొల్లాపూర్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండలం లచ్చునాయక్ తండా కి చెందిన బొడ్క నాయక్ హైదరాబాద్ సి.ఎన్.ఆర్ క్రిస్టల్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హాస్పిటల్ కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ఉన్నారు.


## మాదాసి కురువ తాలూకా కమిటీ ఎన్నిక.



**కొల్లాపూర్ అక్టోబరు 12 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రంలో మాదస్వామి దేవాలయం ఆవరణ ముందు మాదాసి కురువ తాలూకా కమిటీ ఎన్నిక. తాలూకా అధ్యక్షులు. గోపాల్ శేషయ్య. ఉపాధ్యక్షులు ఓరే శేఖర్. ఓరి పెద్ద హుస్సేన్. గౌరవ అధ్యక్షులు గంగ. ప్రధాన కార్యదర్శి. ఒరే వెంకటస్వామి. కార్యదర్శి. రాకుండా బీరయ్య. కోశాధికారి బింగి ఆంజనేయులు. సహాయ కార్యదర్శి వెంకటేష్. తాలూకా అధ్యక్షులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో.మాదాసి కురువలను 12 68 మెమోను ఇంప్లిమెంట్ స్టేషన్ చేయాలని గతంలో కలెక్టర్లకు. ఆర్డీవోలకు. ఎమ్మార్వోలకు. లిఖితపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించు కున్నాము.

## దీపావళి సందర్భంగా టపాసుల విక్రయదారులు చట్టపరమైన నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా ఎస్పీ డి. జానకి**




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 12.** దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో టపాసులు విక్రయించే యజమానులు తెలంగాణ ఎక్స్ప్లో సిస్1884 యాక్ట్ ఎక్స్ప్లోసిస్ రూల్స్ 2008 ప్రకారం అనుమతులు (లైసెన్సులు) తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ తెలిపారు.టపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేదా పెట్రోల్ బంకులు సమీపంలో అలాగే వివాదాస్పద స్థలాలలో ఏర్పాటు చేయరాదు. సంబంధిత తహసీల్దార్ ఫైర్ విభాగం పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.లైసెన్స్ గడువు ముగిసిన వారు ముందస్తుగా పర్మిషన్/రిన్యువల్ తీసుకొని మాత్రమే టపాసుల విక్రయం కొనసాగించాలి, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పని అన్నారు.జిల్లా ప్రజలు కూడా భద్రతా నియమాలు పాటిస్తూ, పిల్లలను పెద్దల పర్యవేక్షణలో టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



**ప్రజా జ్యోతి/అక్టోబర్/12/2025/** కృష్ణ మండలం గూడెబాల్లూరు గ్రామ శివారులోని టైరోడ్డు వద్ద ఆగి ఉన్న కంటైనర్ ను ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం కర్ణాటకకు చెందిన జనార్దన్ హిందూపూర్ నుంచి తిరిగి కర్ణాటక వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు.

## గుండెపోటుతో హెల్త్ అసిస్టెంట్ సలీం మృతి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం లట్టుపల్లి పీహెచ్ సి లో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మహమ్మద్ సలీం(50 )గుండెపోటు తో మృతి చెందారు. ఆదివారం ఉదయం అసలీంకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మహబూబ్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి శాస్త్ర చికిత్స నిర్వహించగా చికిత్స పొందుతూ సలీం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.సలీం మరణంతో తాడూరులో విశాద ఛాయలు అములుకున్నాయి. మృతుడికి భార్య తోపాటు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## ఆర్టీసీ బస్టాండులో వర్షం వచ్చినప్పుడు. బస్సు ఎక్కడానికి దిగడానికి ప్రజలకు ఇబ్బందులు.



**కొల్లాపూర్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వర్షం వచ్చినప్పుడు గుంతలు వాటిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బస్టాండులో ఉన్న చిన్న గుంతలను మట్టి కొట్టించి జెసిపి ద్వారా సదరం చేశారు. వర్షము వచ్చినప్పుడు గుంతలు వెడల్పు కావడంతో ఆర్టీసీ బస్సు రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. ప్రజలు కూడా బస్టాండ్ ఆవరణలో నిలబడడానికి బస్సు ఎక్కడానికి దిగడానికి ఇబ్బందులుగా ఉండేది, ఇట్టి కార్యక్రమాన్నికి బిఆర్ఎస్ పార్టీ నాయకు చేశారు.

## నడకతో సంపూర్ణ ఆరోగ్యం :

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** నడకతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఆర్థరైటిస్ డే సందర్భంగా ఎస్వీఎస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వాకథాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి వాకథాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత దైనందిన జీవితంలో ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపిస్తూ అనేకమంది అనారోగ్యానికి లోనవుతున్నారని, ఆరోగ్యంగా ఉంటేనే మనిషి జీవితం సజావుగా సాగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ప్రజల్లో ఆరోగ్యం పైన అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఎస్వీఎస్ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో వాకథాన్ నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ప్రతి ఒక్కరికి నడక ఎంతో ముఖ్యమన్నారు. ఆరోగ్యంగా , ఫిట్ గా ఉండాలంటే ప్రతిరోజు వాకింగ్, వ్యాయామం అవసరమన్నారు. ఆర్థోపెడిక్ కు సంబంధించి ఎస్వీఎస్ ఆసుపత్రి లో సురక్షితమైన అధునాతన ఎక్విప్మెంట్స్ తో అన్ని రకాల శాస్త్రం చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనే బెస్ట్ ఆసుపత్రిగా ఎస్వీఎస్ ఆసుపత్రి అని ఆయన చెప్పారు. అనంతరం పద్మావతి కాలనీ కృష్ణ టెంపుల్ కమాన్ నుంచి ఏనుగొండ వరకు వాకథాన్ లో ఆయన విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె జె రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, కర్నాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రపంచ ఆర్థోపెడిక్ డే వేడుకలు




తెలంగాణ ఆర్థోపెడిక్ అసోసియేషన్ డాక్టర్ల కాన్ఫరెన్స్ కు హోస్ట్ చేసిన ఎస్ వి ఎస్. ఆకట్టుకున్న వాకతాన్ ర్యాలీ లైవ్ ప్రదర్శనతో అవగాహన ఎస్వీఎస్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆది వారం ప్రపంచ ఆర్థోపెడిక్ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిగాయి. తెలంగాణ ఆర్థోపెడిక్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ ను ఎస్విఎస్ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ కు ఎస్ ఎస్ ఆస్పత్రి యాజమాన్యం హోస్ట్ చేశారు. ప్రపంచ ఆర్థోపెడిక్ డే సందర్భంగా ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ కేజే రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాకతాన్ ర్యాలీ ఆకట్టుకుంది. శ్రీకృష్ణ టెంపుల్ ఆర్చి నుండి ఎస్విఎస్ ఆస్పత్రి వరకు వాకతాన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ఆడిటోరియం లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. 400 మంది ప్రతినిధులు 70 మంది ఫ్యాకల్టీ తో నిర్వహించిన కాన్ఫరెన్స్ అధ్యంతం ఎంతో ఆహ్లాదకరంగా సాగింది. ఆర్థోపెడిక్లో ఆధునిక వైద్యం రీ సర్జరీ, మోకాళ్ళ నొప్పులు ఇబ్బందులు బాధలు, ఆపరేషన్ చేయకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల చర్చలు జరిగాయి. అనంతరం నేరుగా మోకాళ్ళ ఆపరేషన్ లపై లైవ్ స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. వైద్యరంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణం గా ఆధునికతను ఉపయోగించి వైద్యం చేయాలని పలువురు నిపుణులు సూచించారు.

## "సుంకులమ్మ గుడి నిర్మాణానికి రూ.55 వేల విరాళం అందజేత సీఐ వెంకటేశ్వర్లు



**చిన్నంబావి మండలం అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలం పెద్ద మారూర్, గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న సుంకులమ్మ ఆలయ నిర్మాణానికి పెద్ద మారూర్ గ్రామ వాసి, సీఐ చక్కెర వెంకటేశ్వర్లు రూ. 55,000 విరాళాన్ని అందజేశారు. ప్రస్తుతం (మోత్కూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా సీఐ సి. వెంకటేశ్వర్లు విధులు నిర్వహిస్తున్నారు)ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "గత ఫిబ్రవరి 3న గ్రామస్తుల ఆహ్వానం మేరకు సుంకులమ్మ గుడి భూమి పూజలో పాల్గొన్నప్పుడు ఆలయ నిర్మాణానికి రూ. 55 వేల విరాళం ప్రకటించారు. అని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఫిబ్రవరి 3న గ్రామస్తుల ఆహ్వానం మేరకు సుంకులమ్మ గుడి నిర్మాణం భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు చాలా ఏళ్ల నుంచి పూజలు అందుకుంటున్న వంటి గుడి ఎప్పుడో పెద్దలు కట్టించిన రాతి గుడిని తొలగించి అతి పురాతనమైన సుంకులమ్మ గుడి చాలా ఏళ్ల నుండి నిర్మాణం పునరావతం కావడం వల్ల పునర్నిర్మానం చేయాలని గ్రామస్తులం దరూ కలిసి గుడి నిర్మాణం చేయాలని ఆ రోజు గుడి నిర్మాణానికి భూమి పూజ చేయడానికి వచ్చినప్పుడు 55 వేల విరాళంగా ప్రకటించారు ఈరోజు అందజేశారు అలాగే, మా అమ్మ చక్కెర. పకీరమ్మ డబ్బులను ఆలయ నిర్మాణం కోసం 55 వేల రూపాయలను గ్రామస్తులకు అందజేస్తున్నాను" అని పేర్కొన్నారు. అలాగే ఆమె మాట్లాడుతూ ఈ డబ్బులను ఆలయ నిర్మాణానికి వాడాలని సూచించారు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు సీఐ వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రూప్1విజేతకు ఘన సన్మానం



**మల్దకల్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్):** మల్దకల్ జెడ్పీ హై స్కూల్లో 1988బి89టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థి కే ఆర్ చెరువు సుధాకర్ కుమారుడు రాణా ప్రతాప్ గ్రూప్1లో ర్యాంక్ సాధించి అసిస్టెంట్ అడిట్ ఆఫీసర్ గా వనపర్తి లో ఉద్యోగం రావడం పట్ల ఆదివారం 1988బి89బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి పురంధర్ కుమార్ నరసింహారెడ్డి నర్సింలు గార్లపాడు వెంకటేశ్వర్ రెడ్డి ఆనంద రాజ్ ఖాజావలి రామకృష్ణ గౌడ్ వెంకటకృష్ణ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డోలారహన కార్యక్రమం లో పాల్గొన్న బునాదిపురం గ్రామ నాయకులు



**పెబ్బేరు అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** బునియాదిపురం గ్రామంలోని లైన్మెన్ బోయ రామకృష్ణ దంపతుల కుమారుడి డోలారహన కార్యక్రమం లో గ్రామ నాయకులు వనం మల్లేష్ యాదవ్ మారమోని నాగన్న యాదవ్ మాజీ ఉపసర్పంచ్ శివరాజ్ టీ శివరాజ్ వడ్ల రామస్వామి టీ గోవిందు బోయ ఎల్లస్వామి మేకల విజయ్ యాదవ్ మారమోని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు